# పశ్చాత్తాపం

**– ఎస్. ఎస్. వి. ఎ. కె. కుమార్**

క ప్రకటన. నగర శివార్లలో జరుగుతున్న దొంగతనాల గురించి పోలీసుశాఖ
ా తెలియజేస్తోంది. రాత్రిపూట సాధ్యమైనంతవరకు ఒంటరిగా తిరగరాదని తెలి
ేస్తున్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లుగా కని
ఫోను నెం. 100 కుగానీ, 7645322 నంబరుకుగానీ ఫోను చెయ్యవలసినదిగా
తున్నారు. దొంగతనాలు విచిత్రంగా.. అంటే, పసిపిల్లలున్న స్త్రీలను, ముసలివా
వెంట పెట్టుకుని చేస్తున్నారు. కనుక, తెలియని వారిని లోనికి రానివ్వరాదనీ,
్యంగా రాత్రిపూట తెలియని వారికి, కొత్తవారికీ ఆశ్రయం యివ్వరాదనీ తెలియ
న్నారు. ప్రకటన సమాప్తం.''-

.కి ఎదురుగా కూర్చొని వీక్లీ తిరగేస్తున్న అర
చెవిలో అనుకోకుండా ఈ ప్రకటన పడింది.
ుం రాత్రి 7 గంటలు. అది సిటీకి దూరంగా
ఓ ఇండస్ట్రియల్ ఏరియా. అక్కడ ఓ నాలుగైదు
ులుదాకా ఉన్నాయి. వాటికి సంబంధించిన
్స్‌తోపాటు అక్కడక్కడ విసిరేసినట్టుగా ఇల్లు
యక్కడ. పెద్దగా జన సమ్మర్ధం లేని ప్రాంతం
ంగా సాయంత్రం చీకటి పడితే ఇక జనసంచారం
ఉండదు. అరవింద్ అక్కడే ఉన్న సుచిత్రా
ట్స్‌లో ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. ఇంకా పెళ్లి
. ఒంటరిగా ఉంటున్న కారణంగా క్వార్టర్స్
పెద్దవైపోయాయతనికి.

ళ మధ్యాహ్నం నుండి బాగా ముసురు పట్టింది.
ా శీతాకాలం ప్రవేశించటం వలన ఏడు గంట
ిదాటినంత చిమ్మచీకటి ఆవహించింది.

మధ్య జరుగుతున్న దొంగతనాల గురించి, ప్రత్యే
సిటీ చివరలో జరుగుతున్నవాటి గురించి పేపర్లో
ుతున్నవి ఒక్కటొక్కటిగా గుర్తుకు వస్తున్నాయి
కి. ఖాళీగా ఉన్న ఇళ్లల్లోకి అద్దెకి వస్తాం అంటూ
చూడటానికి లోపలికి వచ్చాక దోచుకుపోవటం,
లివాళ్లం, దూరప్రాంతాల వాళ్లం ఈ రోజుకు తల
కుపోతాం అంటూ తరువాత కత్తి చూపించటం..
ాలు.

ి.లో ప్రకటన విన్న అరవింద్‌కి మరోసారి భయ
ది.

రోజే తన చెల్లి పెళ్లికని కొంత సొమ్ము తెచ్చాడు.
ిరితే ప్రయాణం. తనదసలే బండ నిద్ర. అదీకాక
జు ఆఫీసులో బాగా అలసిపోయాడు.

అన్నింటికీ మించి ఉండేదొక్కడు, దెయ్యమంత కొంప. తను నిద్రలో ఉండగా జరగకూడనిది ఏమైనా జరిగితే..., ఆ ఊహే భయంకరంగా తోచిందతనికి.

ఈలోగా- 'టక్ టక్ టక్'- తలుపు కొట్టిన శబ్దం విని పించింది. ఉలిక్కిపడి టైం చూసాడు. పది కావస్తోంది. ఈ టైంలో ఎవరోననుకుంటూ తలుపు తీసాడు. ఎదురుగా ఓ ముసలాడు. జుట్టు నెరిసిపోయి, బాగా ఒంగిపోయి ఉన్నాడు. వానలో బాగా తడిసిపోయి, వణుకుతున్నాడు.

"ఏం కావాలి?''

"బాబూ, వానలో బాగా తడిసిపోతున్నాను. చలికి తట్టుకోలేక పోతున్నాను. సందేళ నుండి అదిగో ఆ అరుగుమీద కూర్చున్నానయ్యా. కానీ ఈ ముసురు తగ్గేలా లేదు. ఈ రాత్రికి గదిలో మూలపడుకుంటానయ్యా. తెల్లారే వెళ్లిపోతాను.'' చాలా వణుకుతూ వస్తోంది గొంతు.

మామూలుగా అయితే సరే అనేవాడేనేమో. కానీ వెంటనే టీ.వి. ప్రకటన గుర్తుకు వచ్చింది.

"అదేం కుదరదు. అసలు నువ్వు ఈ అరుగుమీద ఉండటానికే వీల్లేదు. వెంటనే ఇక్కడనుంచి వెళ్లిపో.'' తలుపు వేసేసాడు.

"పది నిమిషాలు గడిచాయి. మళ్లీ- 'టక్ టక్ టక్'

"వెళ్లిపొమ్మన్నాను కదా. ఇంకా ఇక్కడే ఉన్నావే?''

"బాగా చలిగా ఉందయ్యా. ఈ రాత్రికి లోపల పడుకుంటానయ్యా'' ప్రాధేయపడ్డాడు.

"అదేం కుదరదని యిందాకనే చెప్పాను కదా. వెంటనే బయలుదేరు'' అంటూ తలుపేసేసాడు అరవింద్.

"తలుపు వేసుకుని లోపలైతే కూర్చున్నాడు కా... అతను వెళ్లాడో లేదోనని ఒకటే టెన్షన్. కిటికీ తలు... తెరిచి బయటకు చూసాడు. అక్కడే అరుగు... కూర్చొని వణుకుతున్నాడు. పక్కనే ఒక మూ... దానిలో కత్తి ఉందో, తుపాకుందో అనుకుంటూ ఆ మూటను పరీక్షగా చూసాడు. ఆ మూటలోంచి కొడవలి ఆకారం స్పష్టంగా కనిపిస్తోంది. ఒక్కసారిగా అరవింద్ కాళ్లు చల్లబడ్డాయి. 'ఇంకా నయం, ఇందాక అమాయకంగా తలుపు తీసాను. తియ్యగానే దాన్ని నా పీక మీద వెయ్యలేదు' అనుకుంటూ కిటికీ మూసేసాడు. బుర్ర వేడెక్కిపోతోంది. ఫ్లాస్క్‌లోంచి టీ పోసుకుని తాగాడు. కాస్త స్థిమితపడ్డాక టీ.వి. ఆన్ చేసాడు. నెమ్మదిగా మాగన్ను పట్టింది.

"టక్ టక్ టక్''- తలుపు కొట్టిన శబ్దంతో లేచి కూర్చున్నాడు.

చప్పుడు చెయ్యకుండా కిటికీ కొంచెం తెరిచి చూసాడు. ఎవరో ఒకతను తల దులుపుకుంటూ కనిపించాడు. చేతిలో బ్రీఫ్‌కేస్, ఇన్‌షర్ట్, టైతో ఆఫీషియల్‌గా ఉన్నాడు.

"ఎవరూ?''- తలుపు తియ్యకుండానే ప్రశ్నించాడు.

"హలో, కొంచెం తలుపు తీస్తారా? నా పేరు కిరణ్. నేను ఇక్కడే ఉన్న సురుచి ప్రొడక్ట్స్‌లో కొత్తగా జాయిన్ అయ్యాను. ప్లీజ్ ఓపెన్ ద డోర్.''

"రండి లోపలికి రండి. ఇదిగో ఈ టవల్‌తో తుడుచుకోండి''- అన్నాడు తలుపు తీస్తూ.

అతనితోపాటు గబగబ లోపలకి దూరబోయాడు ముసలాడు. "ఆగాగు నువ్వెక్కడికి? యింకా ఇక్కడేం చేస్తున్నావ్?'' అంటూ అరవింద్ తోసిన తోపుకి దూరంగా వాన నీళ్లలోకి వెళ్లి పడ్డాడు. పైబడిన ముసలితనం కారణంగా లేవడానికి యిబ్బంది పడ్డాడు.

లోపలికి వచ్చి ఫ్లాస్క్‌లోంచి టీ, రెండు కప్పుల్లో పోసి ఒకటి అతనికిచ్చాడు.

"థేంక్యూ'' అంటూ దాన్ని తాగడం మొదలు పెట్టాడు కిరణ్.

"మీ పేరేంటన్నారు?'' ప్రశ్నించాడు అరవింద్.

"కిరణ్, మే ఐ నో యువర్ గుడ్ నేమ్?''

"ఓ ష్యూర్. ఐ యామ్ అరవింద్'' నవ్వుతూ చెప్పాడు అరవింద్.

"మీకు డిస్ట్రబెన్స్ యిచ్చినట్టున్నాను సారీ. ఆఫీస్‌లో కొంచెం లేటయ్యింది. మధ్యాహ్నం నుండి తగ్గకుండా కురుస్తోంది ఈ వాన. ఈ వానలో ప్రయాణం చెయ్యలేక..'' ఆగాడు కిరణ్.

"మీరెక్కడ పనిచేస్తున్నారన్నారు. సరిగా వినపడలేదు?'' అన్నాడు టీ.వి. ఆఫ్ చేస్తూ.

"సురుచి ప్రొడక్ట్స్‌లో చేస్తున్నాను. జాయిన్ అయి ఓ వారం అయింది. యింకా క్వార్టర్స్ ఎలాట్ చెయ్యలేదు. ప్రస్తుతం సిటీ నుండి వెళ్లి వస్తున్నాను. బహూశా నెక్స్ట్ వీక్ క్వార్టర్స్ ఎలాట్ చెయ్యవచ్చు'' అని ఓ క్షణం ఆగి-

"ఇంట్లో ఎవరూ లేనట్టుందే?'' అన్నాడు.

"ఆ, ప్రస్తుతం నేను ఒక్కడినే ఉంటున్నాను.''

"మీరెక్కడ జాబ్ చేస్తున్నారు?"

"సుచిత్రా గార్మెంట్స్‌లో ఇంజనీర్‌గా చేస్తున్నాను."

ఓ పది నిమిషాలు నిశ్శబ్దం. బయట ఉరిమిన ఉరుముకు అదిరిపడ్డాడు అరవింద్.

"ఈ రాత్రంతా వాన యిలాగే సాగేలా ఉంది." అన్నాడు టైం చూస్తూ. సమయం పదిన్నర కావస్తోంది. అరుగుమీద ముసలాడు హఠాత్తుగా గుర్తు వచ్చి కిటికీ తెరిచి అరుగు మీదకి చూసాడు.

"ఎనీ ప్రోబ్లం?" ప్రశ్నించాడు కిరణ్. "నోనో, వాన తగ్గిందేమో చూస్తున్నాను." అన్నాడు తడబడుతూ.

ఆ మూట తలకింద పెట్టుకుని నిద్రపోతున్నాడు. అతనిని ఆ స్థితిలో చూసి జాలి కలిగింది. కానీ యింతలోనే టి.వి. ప్రకటన గుర్తుకు వచ్చింది. పాపం లోపలికి రావడానికి ఎంత బ్రతిమాలాడు? తప్పు చేసానేమో ననే ఆత్మ సంఘర్షణ మొదలైంది. వద్దని వారిస్తున్న మనసే, తప్పు చేస్తున్నావంటూ నిలదీస్తోంది. జాలి ఒక వైపు మానవత్వాన్ని ప్రదర్శించమంటూంటే, తనలోని స్వార్థం ఆత్మ రక్షణే ముఖ్యమంటూ వెనకడుగు వేస్తోంది. చివరకి స్వార్థమే నెగ్గింది. కానీ అదే పరిస్థితులలో కిరణ్‌ను లోనికి రానిచ్చి తప్పు చేస్తున్నానేమో అనిపించింది.

సురుచి ప్రోడక్ట్స్‌లో తన క్లాస్‌మేట్ ఒకతను జాబ్ చేస్తున్నాడు. అప్పుడప్పుడు యిద్దరు కలుసుకునేందుకు ఒకరి ఆఫీసుకు ఇంకొకరు వెళుతూ ఉంటారు. అందువలన అక్కడి స్టాఫ్‌తో కొంత పరిచయం ఉంది అరవింద్‌కి. తన అనుమానాలు తీర్చుకునే ప్రయత్నంగా-

"హలో మీ ఎం.డి. శేఖర్ కదా?" అంటూ అతని ఫీలింగ్స్ గమనిస్తున్నాడు.

"కాదండి. మా ఎం.డి. కృష్ణకాంత్. మాది సురుచి ప్రొడక్ట్స్. మీరు దేని గురించి చెప్తున్నారో?" జవాబిచ్చాడు కిరణ్.

"ఇఫ్ యు డోంట్ మైండ్, సిగార్ వెలిగించనా?" అడిగాడు కిరణ్.

"నో ప్రోబ్లం. ప్లీజ్" అంటూ 'హమ్మయ్య నిజమే చెప్పాడు' అనుకున్నాడు మనసులో. కావాలనే పేరు తప్పు చెప్పాడు. అలాగే తర్వాత అడిగిన అన్ని ప్రశ్నలకు అతని జవాబులతో తృప్తిపడ్డాడు. చివరగా-

"మీది విజిటింగ్ కార్డ్ ఏదైనా..." అంటూ అ... ఆగాడు అరవింద్.

"విత్ ప్లెజర్, టేకిట్" జేబులోంచి ఒకటి తీసి ... దికి అందించాడు. అది చూసిన తరువాత ... నమ్మకం కుదిరింది.

కిరణ్ సిగరెట్ వెలిగిస్తూ అరవింద్‌కు ఆఫర్ చే... అరవింద్‌కి సిగరెట్ కాల్చే అలవాటు పెద్దగా ...యినా, అప్పుడప్పుడు ఫ్రెండ్స్‌తో కలిసినపుడు అలవాటుంది. బయట వాన కురుస్తోంది, ... ఉంటుందనుకుంటూ- 'థేంక్యూ' అంటూ ...చాడు.

కొంతసేపు ఆ విషయం, ఈ విషయం చర్చి...కుని నిద్రకు ఉపక్రమించారు.

• • •



'టంగ్, టంగ్, టంగ్' - ము... క్లాక్ చేస్తున్న సౌండుకు ఒ...రిగా అదిరి లేచి కూర్చు... అరవింద్. గోడమీద ...యారం సమయం ...దని చెప్తోంది. రోజూ ...కల్లా లేచి, మార్నింగ్ ...వెళ్లే అలవాటుంది. ఏదైనా మెళ... ఎందుకు రాలేదో ...కాలేదు, అరవింద్ ఒళ్లంతా ఏదో ... అప్పుడే వ... ట్టుగా భా... ఉంది. మంచం నుండి లేవబోయి ... ఆగిపోయాడు. కి... రోజే యింటికి ఫోన్ ... తెల్లవారిజామునే ... లుదేరి మధ్యాహ్నాని... ఇంటికి చేరుకుంట... చెప్పాడు. కానీ అసలు ... నుండే లేవలేదు. నెమ్మదిగా నిలబడ్డాడు.

బయట గందరగోళంగా అని... తలుపుతీసి బయటకు వచ్చాడు ... పదిమంది దాకా పోగయ్యా... అరుగు మూల ముసలాడు పడుకు... చోట గుమిగూడారు. వాళ్ల దగ్గ... వెళ్లి అక్కడ దృశ్యం చూసిన ...వింద్ ఒక్కక్షణం అదిరిపడ్డాడు.

## బాడ్‌లక్

అందాలతార యుక్తా ఇప్పుడు



… ఒక్క సినిమా లేక తెగ ఫీలయిపోతోంది. … నటించిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా …తుండడంతో నిర్మాతలు ఈమెతో సినిమా …లంటేనే గజగజా వణికిపోతున్నారు. తనకు …న డైరెక్టర్లు, నిర్మాతల చుట్టూ తెగ ప్రదక్షిణలు …ది. మళ్లీ మంచిరోజుల కోసం కళ్లు కాయలు …ా ఎదురుచూస్తోంది.

## మోడల్ మదర్

…టేనే అమ్మకాదు ఆప్యాయత, అనురాగాన్ని … ప్రాణానికి ప్రాణంగా చూసుకునే ఏ ఆడదైనా … అంటోంది సుస్మితా. అందాల సుందరిగా …వత్ ప్రపంచాన్ని తన కనుసన్నలతో శాసించిన …తా రేణీ అనే అమ్మాయిని దత్తత తీసుకుని …రుముద్దుగా పెంచుకుంటోంది. ఈమధ్య రేణీ …నరోజు సందర్భంగా తన పనులన్నిటినీ వాయిదా …కుని బర్త్‌డే ఫంక్షన్‌కి వచ్చిన పిల్లలందరితో సర … గడిపింది. పిల్లల కోసం వేయించిన ఓ సిని …ి ఎంతో శ్రద్ధగా చూసింది.

"పాపం చలికి గడ్డకట్టి పోయినట్టున్నాడు. నిన్నంతా వాన కదా. చలికి తట్టుకోలేక చచ్చిపోయినట్టున్నాడు" - అంటున్నాడు పక్క వాటా వెంకట్రావు.

"ఎవరో యితను?" అప్పుడే అక్కడ చేరిన ఒకరి ప్రశ్న.

"ఏమో, నాకు తెలీదు. పొద్దున్నే చీకటితో బయటకు వెళ్లి, నేనూ యిప్పుడే వస్తున్నాను. పొద్దున్నే చీకటిలో సరిగా కనిపించలేదు" అన్నాడు వెంకట్రావు.

ఈలోగా ఒక పదేళ్ల అమ్మాయిని వెంట పెట్టుకుని చాల ఖంగారుగా అక్కడికి వచ్చాడు ఆ కాంపౌండ్ వాచ్‌మేన్ నరసయ్య. ఆ అమ్మాయి వస్తూనే- "తాతయ్యా" అంటూ పెద్ద పెట్టున ఏడుస్తూ అతడి మీద పడిపోయింది.


"ఇతను ఎవరు నరసయ్యా? ఎవరీ అమ్మాయి?" ప్రశ్నించాడు వెంకట్రావు.

"మన క్వార్టర్స్ వెనకాల చాల ఖాళీ స్థలం ఉంది కదయ్యా. అక్కడ బాగా గడ్డి మొలిచి చిందరగా ఉందని గడ్డి కోయడానికి తీసుకువచ్చాను. రెండు, మూడు రోజుల నుంచి వచ్చి గడ్డి కోసుకుపోతు న్నాడు. బాగా దూరం నుంచి వస్తున్నాడు. నిన్న మధ్యాహ్నం నుండీ ఒకటే వాన కదా, అందుకే ఎక్కడికీ వెళ్లలేక యిక్కడే ఉండిపోయినట్టున్నాడు. పై బడిన వయసు కదయ్యా, చలికి తట్టుకోలేక పోయాడేమో. ఆ పిల్ల అతని మనవరాలు. పాపం అమ్మా, అయ్యా లేని పిల్ల. తాతయ్య దగ్గరే ఉంటోంది." నరసయ్య మాటలు విని అందరూ నిట్టూర్చారు.

"వాననలు రాక కొంతమంది ఛస్తుంటే, వానలు వచ్చి కొంతమంది పోతున్నారు. ఏంటో చిత్రం"- అంటూ నెమ్మదిగా ఒక్కరొక్కరే అక్కడినుండి వెళ్లిపో యారు.

ఆ పిల్ల ఏడ్చి ఏడ్చి ఓపిక లేక నీరసంగా పడిపో యింది.

ఆమెని చూసి చాలా జాలి కలిగింది అరవింద్‌కి. తన వల్లే ఆమె తాత చనిపోయాడనీ, ఆమె నిరాశ్రయురా లైందనీ ఆలోచిస్తున్న అతని మనసు వికలమైపో యింది. తనవల్ల తప్పు జరిగింది, కానీ యిప్పుడేం చెయ్యగలడు అనుకుంటున్న తన మనోపథంలో కిరణ్ మెరిసాడు.




'అవును, అతనేడి?' అనుకుంటూ లోనికి పరిగెత్తాడు. మొత్తం అన్ని గదులూ వెతికాడు. గబగబా బీరువా దగ్గరకు పరిగెత్తిన అరవింద్- అలానే బొమ్మలా ఉండిపోయాడు.

బీరువా బార్లా తెరచి ఉంది. అప్పుడే కొన్న కొత్త బీరువా సర్దుకోవడా నికి సిద్ధంగా ఉన్నట్లు అంతా ఖాళీగా ఉంది. ఒక్కసా రిగా కుప్పకూలిపోయాడు. అనుకున్నంతా జరిగింది ఒకటా, రెండా, యాభై వేలు. తన నాలుగేళ్ల కష్టార్జితం 'మోసపోయావ్, తళుకు బెళుకులు చూసి మోసపో యావు' ఘోషిస్తున్న అంతరాత్మకు తన వద్ద సమా ధానం లేక నిశ్చేష్టుడైపోయాడు.

చిన్నప్పుడు చదువుకున్న ఈశ్వర చంద్ర విద్యాసా గర్ కథ ఒకటి గుర్తు వచ్చింది. ఆ కథలో ప్రఖ్యాత విద్వాంసుడు విద్యాసాగర్ ఒక సభలో ఉపన్యసింపబ డటానికి ఆహ్వానించబడతారు. సాదాసీదాగా సామా న్యమైన వేషధారతో వెళ్లిన ఆయనను గేట్‌కీపర్ లోనికి వెళ్లనీయడు. ఎంత నచ్చచెప్పినా ఆయనను బయ టకు గెంటి వేస్తాడు. తరువాత సూటు, బూటు, హేటుతో టిప్పుటాపుగా తయారై వచ్చి, ఎటువంటి అభ్యంతరమూ లేక సభలో ప్రవేశించగలుగుతారు. చివరన ఆయన, ఆ గేట్‌కీపర్ తనకి కాదనీ, తన వస్త్రా లకి గౌరవం యిచ్చాడనీ చెప్తారు.

ఇప్పుడు తనవల్ల అదే జరిగింది. సామాన్యంగా ఉన్న ముసలాడి మీద జాలి కలగలేదు. పైగా అతనిపై అనుమానం పెంచుకుని, జాగ్రత్తపడి, దానిని ఆత్మర క్షణ అని మనసుకు సర్దిచెప్పుకున్న అరవింద్, చక్కగా, నీటుగా నాలుగు ఇంగ్లీషు ముక్కల రెక్కలతో వచ్చిన మోసానికి సర్వం సమర్పించాడు. తను చేసిన పనికి సిగ్గుపడ్డాడు.

బయట ఏదో ఆగిన శబ్దం వినబడి వెలుపలకి వచ్చాడు అరవింద్. నరసయ్య బయటనుండి ఎడ్ల బండి తీసుకువచ్చాడు. "శవాన్ని బండిలో పెడదాం, ఓ చెయ్యి వెయ్యి" అంటూ బండివాడిని పిలిచాడు నరసయ్య. అంతవరకూ శవాన్ని సూటిగా చూడలేక పోయాడు అరవింద్. చివరిసారిగా అతన్ని పరీక్షగా చూసాడు, పశ్చాత్తాపంతో.

శూన్యంలోకి చూస్తూ నిర్జీవంగా ఉన్నాయి చలనం లేని ఆ కళ్లు.

"నన్నెందుకు 'హత్య' చేసావు?" అని బాధగా, అమాయకంగా ప్రశ్నిస్తున్నట్టు ఉన్నాయి అతని కళ్లు. సూటిగా కళ్లల్లోకి చూడలేకపోయాడు.

"అవును, నేనే, నేనే నిన్ను హత్య చేసాను. ఆత్మరక్ష ణనే నెపంతో, భయమనే కత్తితో నిన్ను చంపేసిన కిరా తకుడిని నేనే. నా పాపానికి నిష్కృతి లేదు. నన్ను క్షమించవూ?" అంటూ మనసు లోయలోంచి మాన వత్వం నీరసంగా పలికిస్తున్న మాటలు కళ్లల్లో నీరుగా మారాయి.

అదే క్షణంలో రెండు కన్నీటి బొట్లు అతనికి సమ ర్పించే అశ్రుతర్పణంలా మౌనంగా క్రిందికి జారాయి.

ఒక నిర్ణయానికి వచ్చి లేచాడు. ఏడ్చి ఏడ్చి నిస్త్రా ణగా పడుకునే పాపని ఆప్యాయంగా దగ్గరికి తీసుకు న్నాడు.

★